**ఃః శ్రీ అన్నమాచార్య సంకీర్తన – కార్యక్రమ ప్రారంభంలో ... ఃః** **(30.05.2020)**

| | | | |
|---|---|---|---|
| 01. | పల్లవి : | చూడరమ్మ సతులాల సోబాన పాడరమ్మ ! | |
| | | కూడున్నది పతి చూడికుడుత నాంచారి !! | !! చూడరమ్మ !! |
| 02. | చరణం : | శ్రీ మహాలక్ష్మియట సింగాలకే మరుదు ! | |
| | | కాముని తల్లియట చక్కదనాలకే మరుదు ! | |
| | | సోముని తోబుట్టువట సొంపుకళలకే మరుదు ! | |
| | | కోమలాంగి ఈ చూడికుడుత నాంచారి !! | !! చూడరమ్మ !! |
| 03. | చరణం : | కలశాబ్ధి కూతురట గంభీరాలకే మరుదు ! | |
| | | తలప లోకమాతయట దయ మరి ఏమరుదు ! | |
| | | జలధి నివాసినియట చల్లదన మేమరుదు ! | |
| | | కొలది మీర ఈ చూడికుడుత నాంచారి !! | !! చూడరమ్మ !! |
| 04. | చరణం : | అమర వందిత యట అట్టేమహిమకే మరుదు ! | |
| | | అమృతము చుట్టమట ఆనందాలకే మరుదు ! | |
| | | తమితో శ్రీ వేంకటేశు తానెవచ్చి పెండ్లాడే ! | |
| | | కొమెర వయస్సు ఈ చూడికుడుత నాంచారి !! | !! చూడరమ్మ !! |

**ఃః శ్రీ అన్నమాచార్య సంకీర్తన – కార్యక్రమ ముగింపులో ... ఃః** **(30.05.2020)**

| | | | |
|---|---|---|---|
| 01. | పల్లవి : | కదిరి నృసింహుడు కంభమున వెడలె ! | |
| | | విదితముగా సేవింపరో మునులు !! | !! కదిరి !! |
| 02. | చరణం : | ఫాలలోచనము భయదోగ్రముఖము ! | |
| | | జ్వాలామయ కేసరములును ! | |
| | | కాలరౌద్ర సంఘటిత దంతములు ! | |
| | | హేలాగతి ధరియించుక నిలిచె !! | !! కదిరి !! |
| 03. | చరణం : | ముడివడు బొమ్మలు ముంచిన ఊర్పులు ! | |
| | | గడగడ నదరెటి కటములును ! | |
| | | నిడుదనాలుకయు నిక్కుకర్ణములు ! | |
| | | అడియాలపు రూపై వెలసె !! | !! కదిరి !! |
| 04. | చరణం : | సకలాయుధములు సహస్ర భుజములు ! | |
| | | వికటన ఖంబులు వెసబూని ! | |
| | | వెకలియగుచు శ్రీ వేంకటేశ్వరుడు ! | |
| | | ప్రకటపు దుష్టుల భంజించె నిదివో !! | !! కదిరి !! |